అన్నపుగడ్డ కట్టినది. అద్దంతయు నేను తినఁ గలనా? [కొమ్మకు కట్టిన మూట తాఁకి] పోయినదే! ఇంకను లోపలగా నున్నదా? [పట్టుకొని ఎత్తి] లోపలఁగాను లేదు. ఏమైనది? [అని విదిలించును.]

వేలి:—[పొదవెనుక] ఊఁ ఊఁ వెదుకు వెదుకు! అది గట్టిగా నాకడ ఉన్నది లెమ్ము.

[అని క్రింద పడవైచి దానిమీఁద కూరుచుండును.]

సంసారి:—[నాఁగలి కదిల్చి మరల మూట విదిల్చి] ఏమిటి ఆశ్చర్యము! పెద్దపింత! ఇట ఎవరూ లేరు. అన్నము పోయినది. ఒకవేళ పిట్టలు తిన్న యెడల కొన్ని మెతుకులు క్రింద పడియుండును. ఇచట ఎవరూ లేకపోయినప్పటికి అన్నము ఎటులో మాయమైనది.


వేలి:—[లేచి చూచి] ఆ! ఇఁక ఇతఁడు దయ్యమును ఆహ్వానించును.

పోనీ! నేను ఆఁకలిచే చచ్చిపోవను. ఎవరేని తీసికొనిన తీసికొందురుగాక! తిందురుగాక! అది వారికి సుఖ మిచ్చుఁగాక!

వేలి:—[ఉమిసి] ఛీ పాడు సంసారి! వీఁడు వీరిని వారిని తిట్టుటకు బదులు 'అది వారికి సుఖ మిచ్చుఁగాక!' అని మాత్రము ఆశీర్వదించుచున్నాఁడు! ఇట్టివానిని ఎవఁడేమి చేయఁ గలఁడు?

[సంసారి విశ్రాంతి గొన శయనించి పరిస్మరణ మొనర్చి ఆవులించి నిదురించును. వేలిగాఁడు పొదచాటునుండి వెలుపలికి వచ్చి]

ఇపుడు మా రాజుతో మాటలాడుట ఆవశ్యకము. మా అధిపతి—'నీ వెపుడును నరకమునకు తగినంతమంది కర్షకులను తీసికొనిరావేమి? చూడు! ఎంతమంది బ్రాహ్మణులు కోమటులు క్షత్రియులు లోనగు అన్ని జాతులవారును క్రిక్కిఱియుచున్నారో!' అని దండించుచుండును. ఇటువంటివానిని సాధించుట యెటులు? ఇతనిని స్వాధీనపఱచుకొను ఉపాయ మేదియు లేదు. అతని నోటిలోని అన్నమును నేను అపహరింపలేదా? ఇంతకంటె ఎక్కువ నే నేమి చేయఁ గలను? అప్పటికి ఇతఁడు కలఁగఁబడి తిట్టఁడు. నా నేరుపు అంతయు ముగిసినది. మంచిది. నేనుపోయి ఈ విషయమును మా నాయకునకు విన్నవించుకొందును.



సంసారి:—మంచిది. అది ఇఁక దొరకునట్లు తోఁపదు.

[అని నేలలో దూఱి అంతర్ధానము చేయును.]

